https://vijayamdaily.com

విజయం

అక్షర సమరానికి నాంది..

పేజీలు : 8

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శుక్రవారం / అక్టోబర్ 14 / 2022

https://vijayamdaily.com





## సర్కార్ బడుల్లో తొలిమెట్టు

# సమర్థవంతంగా అమలుచేయాలి

### కలెక్టర్లు తొలిమెట్టును ప్రత్యేకంగా పర్యవేక్షించాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ

**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 13(విజయంన్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో తొలిమెట్టు కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని , తొలిమెట్టు ను జిల్లా కలెక్టర్ లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ అన్నారు. తొలిమెట్టు కార్యక్రమం అమలుపై గురువారం హైదరాబాద్ నుంచి విద్యాశాఖ పాఠశాల విద్యా సంచాలకులు శ్రీ దేవసేన, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులతో రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా విద్యా శాఖ కార్యదర్శి మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రాథమిక దశలో విద్యార్థుల విద్యా ప్రమాణాలు చాలా తక్కువగా ఉన్నాయని, 75% మంది విద్యార్థులకు పూర్తి స్థాయి ప్రమాణాలు ఉండటం లేదని, జాతీయ సర్వే ప్రకారం దేశంలో చివరి నుండి 3వ స్థానంలో మనం ఉన్నామని తెలిపారు. దేశంలో అనేక రంగాలలో ముందు వరుసలో ఉన్న మన రాష్ట్రం విద్యా ప్రమాణాలో సైతం మంచి ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో, పిల్లల కనీస ప్రమాణాలు పై శ్రద్ధ తో తొలిమెట్టు కార్యక్రమం రూపొందించామని ఆమె అన్నారు. ప్రాథమిక స్థాయి పిల్లలకు అక్షరాలను గుర్తించడం, చిన్న చిన్న వ్యాసాలు చదవడం, బేసిక్ మాడ్స్ తదితర అంశాల పై పిల్లలను భాగస్వామ్యం చేస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో బోధన జరిగే

- మిగతా 3లో



## పేద ఇంటర్ విద్యార్థినికి

# ఆర్థిక చేయూత

**ఖమ్మంప్రతినిధి, తల్లాడ- విజయంన్యూస్:** తల్లాడ మండలం వెంకన్న పేట గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన ఇశ్నేపల్లి పూజిత ఇంటర్ విద్య కొరకు పాఠశాల ఫౌండేషన్ అమెరికా - ఇండియా సంస్థ ద్వారా 60 వేల రూపాయలను అందించడం జరిగింది. ప్రస్తుతం పూజిత తమిళనాడులోని పావల్ విద్యాశ్రమంలో ఇంటర్ ఎంపీసీ విభాగంలో ప్రథమ సంవత్సరం చదువుతున్నది .ఇస్నేపల్లి పూజిత తండ్రి నరసింహారావు తన ఆర్థిక ఇబ్బందులన్నీ సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కి తెలియజేయగా ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని పాఠశాల ఫౌండేషన్ అమెరికా ద్వారా 60 వేల రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ వివి గౌతమ్ ద్వారా వారికి అందించడం జరిగింది .తన ఇంటర్ చదువు కొరకు ఆర్థిక సహాయం అందించిన పాఠశాల ఫౌండేషన్ ఇండియాకు సత్తుపల్లి ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టర్ పాఠశాల ఫౌండేషన్ అమెరికా ఇండియా సభ్యులని ప్రత్యేకంగా అభినందించారు.

- మిగతా 2లో



## పోడు భూముల సర్వే

# త్వరగా పూర్తి చేయాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులకు అదేశించిన కలెక్టర్

**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 13(విజయంన్యూస్):** పోడు భూముల సర్వే ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టి, లక్ష్యం త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి భద్రాచలం ఐటిడిఎ పీవో గౌతమ్ పోట్రూ, ఎంపిడివో లు, తహశీల్దార్లు, అటవీ అధికారులతో పోడు భూముల సర్వే పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. సర్వే ప్రక్రియ వేగవంతం చేసి, నెలాఖరులోగా పూర్తి చేయాలని అన్నారు.జిల్లా వ్యాప్తంగా 94 గ్రామ పంచాయతీలకు సంబంధించి 132 ఆవాసాల్లో 42409.04 ఏకరాలకు గాను 18295 దరఖాస్తుల పై క్షేత్ర విచారణ జరుగుతున్నట్లు ఆయన అన్నారు. గురువారం నాటికి

- మిగతా 2లో



## బీజేపీ స్వార్థంతోనే

# మునుగోడు ఉపఎన్నిక

- ద్రవ్యోల్బణం, రూపాయి పతనం, ఆర్థిక మందగమనంపై కేంద్రం మౌనమెందుకు?
- మునుగోడు ఉప ఎన్నిక ప్రచార సభలో బీజేపీపై మండిపడిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 13(విజయంన్యూస్)** తెలంగాణలో కులవృత్తుల జీవనోపాధికి సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. గురువారం రాత్రి మును గోడు ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా కొరటి కల్ గ్రామంలో కురుమ ఆత్మీయ సమ్మేళన సహపంక్తి భోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి పువ్వాడ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిం చారు. తెలం గాణలో ప్రతి వర్గం, కులం

- మిగతా 2లో



## నేనున్నా...

# ధైర్యంగా ఉండండి!!

- అభాగ్యులకు నామ భరోసా
- సేవ చేసే నాయకుడికి ప్రజల హృదయాల్లో స్థానం
- పేదల సేవలోనే ఆత్మ సంతృప్తి : ఎంపీ నామ
- ముగ్గురికి రూ.7.50 లక్షల విలువైన 3 ఎల్వోసీలు అందజేసిన ఎంపీ నామ

**ఖమ్మం, అక్టోబర్ 13(విజయంన్యూస్):** “మానవ సేవే మాధవ సేవ” అన్న సూక్తిని సార్థకం చేసుకున్నారు టీఆర్ఎస్ (బీఆర్ఎస్) పార్టీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్

- మిగతా 2లో

# నేనున్నా... ధైర్యంగా ఉండండి!!

(మొదటి పేజీ తరువాయి)

సభ్యులు నామ నాగేశ్వరరావు. మానవ జీవితానికి పరమార్ధా నిచ్చే ఎన్నో సామాజిక కార్యక్రమాలతో ప్రశంసలందు కుంటున్న నామ, అడిగిన వారికి కాదనకుండా చాతనైనంతా సాయం చేయడం ఆయనలోని సహజ మానవ నైజత్వమని మనందరికీ తెలిసిందే.. సీఎంఆర్ఎఫ్ ద్వారా నేనున్నాంటూ పేదలకు పెద్ద ఎత్తున భరోసా ఇస్తున్నారు.. తాజాగా కష్టాల్లో ఉండి, మెరుగైన వైద్యం చేయించుకోలేని ముగ్గురికి ఒక్కొక్కరికి రూ. 2.50 లక్షల చొప్పున మొత్తం రూ. 7 లక్షల 50 వేల విలువైన మూడు ఎల్ వోసీలు మంజూరు చేయించిన ఘనత నామది. మానవత్వానికి మచ్చు తునక. సింగరేణి మండలం గిద్దవారిగూడెం గ్రామానికి చెందిన బి. గీతాబాయికి రూ. 2.50 లక్షలు, ఆమె కుమారుడు బి. రాజేందర్ కు రూ. 2.50 లక్షల విలువైన మరో ఎల్వోసీని మంజూరు చేయించడం ఆయనలోని మానవ సేవకు నిలువెత్తు నిదర్శనంగా చెప్పవచ్చు. రఘునాథపాలెం మండల కేంద్రానికి చెందిన ఆర్.వెంకటరమణకు మెరుగైన వైద్యం చేయించుకునేందుకు రూ. 2.50 లక్షల విలువైన ఎల్వోసీని మంజూరు చేయించడం గమనార్హం. ముగ్గురూ హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో మెరుగైన చికిత్స చేయించుకునేందుకు ఎంపీ నామను ఆశ్రయించగా, ఈ ఎల్వోసీలను మంజూరు చేయించారు. వీటిని గురువారం హైదరాబాద్ లోని వారి స్వగృహంలో సంబంధిత వ్యక్తులకు నామ స్వయంగా ఎల్వోసీ లు అందజేసి, వారికి అభయం ఇచ్చి, భరోసా కల్పించి, నేనున్నానని మానసిక ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ పేదలను వెన్నంటి ఉండే నాయకుడు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేస్తారని అన్నారు. నాయకుడిగా పది మందికి చేసే సేవలోనే ఆత్మ సంతృప్తి లభిస్తుందన్నారు. పేదలను మానవత్వంతో ఆదుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని నామ అన్నారు.

పేదల అభ్యున్నతి కోసం తెలంగాణ ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, పెద్ద ఎత్తున ఆదుకుంటుందన్నారు. మానవత్వంలో దైవత్వాన్ని ఇముడ్చుకుని, కష్టాల్లో ఉన్న అభాగ్యులను ఆదుకోని, వారికి చేయుతనిచ్చి బాసటగా నిలువడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. పేదల సేవలోనే తనకు సంతోషం ఉందన్నారు. కష్టాల్లో ఉన్న వారికి చేతనైనంత సాయం చేయడంలో ఉన్న ఆత్మ సంతృప్తి మరెందులోనూ లభించలేదన్నారు. తద్వారా జీవితానికి ఆనందం, తృప్తి కలుగుతుందని నామ స్పష్టం చేశారు.



# బీజేపీ స్వార్ధంతోనే మునుగోడు ఉపఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

బాగుపడాలనేదే ప్రభుత్వ సంకల్పమని, అదే తమ సిద్ధాంతం అని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టంచేశారు. మునుగోడు ఉప ఎన్నికలో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభా కర్‌రెడ్డిని అత్యధిక



మెజార్టీతో గెలిపించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. నిన్నటివరకు కురుమలు ఇచ్చిన గొంగడి కప్పుకొని, గొర్రెపిల్లను పట్టుకొని పోయిన పాలకులే తప్ప, వారికి మొదటి సారి గొర్రెపిల్లలను ఇచ్చిన పాలకుడు మాత్రం సీఎం కేసీఆర్ ఒక్కరేనని మంత్రి తేల్చిచెప్పారు. తెలంగాణ సబ్బండ వర్ణాల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసిఆర్ సారథ్యంలో చిత్తశుద్ధితో పనిచేస్తున్న దన్నారు. ఎన్ని ఆటంకాలెదురైనా మరింత పట్టుదలతో అభివృద్ధి ప్రస్థానం కొనసాగిస్తూనే ఉంటామన్నారు. బీజేపీ పాలనలో దేశం ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదని రూపాయి విలువ రోజురోజుకూ పడిపోతున్నదని విమర్శించారు. బీజేపీ స్వార్ధంతోనే మునుగోడు ఉపఎన్నిక వచ్చిందన్నారు. ధరల పెరుగుదల, రూపాయి విలువ పడిపోవడం, ఆర్థిక వృద్ధి మందగించడం వంటి వాటికి ఉక్రెయిన్-రష్యా యుద్ధం, ఇతర బయటి అంశాలనే కారణమని మోదీ సర్కార్ చెప్పుకురావడాన్ని ఆక్షేపించారు. వీటికి బయటి అంశాలే కారణమని బీజేపీ ప్రభుత్వం చేతులెత్తేసిందని, అలాంటప్పుడు అధికారంలో మౌనంగా ఉండడం ఎందుకని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణలోని అన్ని వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఆయన పాలనను యావత్ దేశ ప్రజానీకం కోరుకుంటుంటే బీజేపీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని పేర్కొన్నారు. ఈ ఎన్నికలో బీజేపీ మూడో స్థానానికి పరిమితం కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం, స్థానిక ప్రజాప్రతి నిధులు, టీఆర్ఎస్ నాయకులు, కురుమ సంఘం నేతలు పాల్గొన్నారు.

## పేద ఇంటర్ విద్యార్థినికి

# ఆర్థిక చేయూత

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమంలో సహారా మినిస్ట్రీట్ సంస్థ చైర్మన్ కొండ్రు లాల్ బహుదూర్ శాస్త్రి, పాటశాల ఫౌండేషన్ సభ్యులు సహారా మినిస్ట్రీట్ సంస్థ చైర్మన్ లాల్ బహుదూర్ శాస్త్రి కళ్యాణపు సాంబశివరావు, మాదినేని నరసింహారావు, వాసిరెడ్డి రామ్మోహన్ రావు, నరేంద్ర స్వరూప్, కళ్యాణపు సత్యనారాయణ, చంద్రకాని నవీన్ పాల్గొన్నారు. గతంలో జిల్లాలోని పేద విద్యార్థులుకు ఆర్థిక సహాయం అందించిన పాఠశాల ఫౌండేషన్ సభ్యులకి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.



## పోడు భూముల సర్వే

# త్వరగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

2662 దరఖాస్తుల (14.55 శాతం) పరిశీలన పూర్తి చేసినట్లు ఆయన అన్నారు. 46 టీముల ద్వారా సర్వే ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి రోజుకు ఒక్కో టీమ్ కనీసం 10 దరఖాస్తులకు పైగా పరిశీలన పూర్తి చేయాలన్నారు. టీముల సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఇంటి స్థలాలకు ప్రాధాన్యత నిచ్చి వెంటనే పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. సర్వే తదుపరి నివేదిక గ్రామ సభకు




సమర్పించాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. పోడు చేస్తున్న భూమిని కాకుండా క్రొత్తగా అటవీ భూమిని ఆక్రమణ చేయకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, జిల్లా అటవీ అధికారి సిద్ధార్ద్ విక్రమ్ సింగ్, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, ఎఫ్డివోలు ప్రకాశ రావు, మంజుల, ఎఆర్వో రాధిక, అధికారులు తదితరులు ఉన్నారు.

జిల్లా స్టాఫర్లు.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను
VTV VijayamTV
వేగవంతమైన మీడియా ..నిజాయితీ కలిగిన మీడియా కావాలని జనం కోరుకుంటున్నారు. అలాంటి ఆలోచనతోనే జనం కోసం.. నిజం కోసం.. ప్రతి వార్త ప్రజల కోసం అనే ట్యాగ్‌లైన్‌తో జనం ముందుకు వచ్చిన మా విజయం తెలుగు టీవి , య్యూట్యూబ్ చానల్ ను ప్రారంభించిన అతి కొద్దిరోజుల్లోనే అత్యధిక ప్రజాదరణ పొందింది. అలాంటి దమ్మున మీడియాలో పనిచేసేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్రాల నుంచి జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను. ఎటువంటి టార్గెట్‌లు లేవు
ఆసక్తి కలిగిన వారు మీ రిజమ్‌ను hanumananjaiah@gmail.com పంపించగలరు.
విజయం టివి తెలుగు న్యూస్ చానల్

# పేదల సేవలోనే భగవంతుడున్నాడు : ఎంపీ నామ

- రూ5 లక్షల విలువైన 2 ఎల్వోసీలు అందజేసిన ఎంపీ నామ

**కారేపల్లి అక్టోబర్13 (విజయం న్యూస్):** కష్టాల్లో ఉన్న వారికి చేతనైనంత సాయం చేయడంలో ఉన్న ఆత్మ సంతృప్తి మరెందులోనూ లేదని ఎంపీ నామా నాగేశ్వరరావు అన్నారు. మానవ జీవితానికి పరమార్ధానిచ్చే ఎన్నో సామాజిక కార్యక్రమాలతో ప్రశంసలందు కుంటున్న నామ, అడిగిన వారికి కాదనకుండా చాతనైనంతా సాయం చేయడం ఆయనలోని సహజ మానవ నైజత్వమని మనందరికీ తెలిసిందే. సీఎంఆర్ఎఫ్ ద్వారా నేనున్నాంటూ పేదలకు పెద్ద ఎత్తున భరోసా ఇస్తున్నారు.. తాజాగా కష్టాల్లో ఉండి, మెరుగైన వైద్యం చేయించుకోలేని ముగ్గురికి ఒక్కొక్కరికి రూ. 2.50 లక్షల చొప్పున మొత్తం రూ. 7 లక్షల 50 వేల విలువైన మూడు ఎల్ వోసీలు మంజూరు చేయించిన ఘనత నామది. అదీనూ ఒకే కుటుంబంలో ఇద్దరికి రూ.5 లక్షల విలువైన రెండు ఎల్వోసీలు మంజూరు చేయించడం ఆయనలోని మానవత్వానికి మచ్చు తునక. సింగరేణి మండలం గిద్దవారిగూడెం గ్రామానికి చెందిన బి. గీతాబాయికి రూ. 2.50 లక్షలు, ఆమె కుమారుడు బి. రాజేందర్ కు రూ. 2.50 లక్షల విలువైన మరో ఎల్వోసీని మంజూరు చేయించడం ఆయనలోని మానవ



సేవకు నిలువెత్తు నిదర్శనంగా చెప్పవచ్చు.కష్టాల్లో ఉన్న వారికి చేతనైనంత సాయం చేయడంలో ఉన్న ఆత్మ సంతృప్తి మరెందులోనూ లభించలేదన్నారు. తద్వారా జీవితానికి ఆనందం, తృప్తి కలుగుతుందని నామ స్పష్టం చేశారు.



# రైతులకు రుణమాఫీ,కొత్త రుణాల అందజేత

- బిక్కసాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 85 మంది కొత్త రైతులకు 30 లక్షల రుణమును
- 255 మంది రైతులకు 55 లక్షల రుణమాఫీ నగదును రైతులకు అందజేత

**బూర్గంపహాడ్, అక్టోబర్ 13(విజయం న్యూస్):** భద్రాద్రి జిల్లా బూర్గంపహాడ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం నందు ఖరీఫ్ పంటకు సంబంధించి 85 మంది కొత్త రైతులకు 30 లక్షల రూపాయల రుణమును, రుణమాఫీకి సంబంధించిన 255 మంది రైతులకు సంబంధించి 55 లక్షల చెక్‌ను బిక్కసాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ కుందూరు పెద్దిరెడ్డి,బొల్లు రవి,కోడి పెద్ద లింగయ్య, ఉండేటి గోవర్ధన్,మేడగం రామిరెడ్డి, సీఈఓ ప్రసాద్,ఉమర్,తిరుపతి రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సర్కార్ బడుల్లో తొలిమెట్టు

# సమర్ధవంతంగా అమలుచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

విధంగా కార్యాచరణ సిద్ధం చేయాలని కలెక్టర్ లకు ఆమె సూచించారు. తొలిమెట్టు అమలుకు సంబంధించి 223 జిల్లా ఆర్.పి. (రిసోర్స్ పర్సన్స్), 2818 మండల ఆర్.పీ లకు, 48 వేల ప్రాథమిక దశ ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ అందించామని, 600 పైగా సీనియర్ ప్రధానోపాధ్యాయులకు తొలిమెట్టు మండల నోడల్ అధికారులుగా బాధ్యతలు అప్పగించామని , అక్టోబర్ 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రాథమిక విద్యార్థులను పరిక్షించి ప్రస్తుత సామర్థ్యాన్ని యాప్ లో పిల్లల ఆధార్ నెంబర్ ల వారిగా నమోదు చేయాలని పేర్కొన్నారు. జిల్లాలో కలెక్టర్ లు ఆకస్మిక తనిఖీ నిర్వహిస్తూ క్షేత్రస్థాయిలో తొలిమెట్టు పకడ్బందీగా అమలు చేయాలని, విద్యార్థుల ప్రమాణాలను, పురోగతిని పర్యవేక్షించాలని ఆమె సూచించారు. ప్రతిరోజు పాఠశాలలో తొలిమెట్టుకు సంబంధించి తరగతులను తీసుకునే విధానంలో మార్పులు రావాలని, పిల్లలను ఆకట్టుకునే విధంగా తరగతులు నిర్వహించాలని అన్నారు. ప్రతిరోజు పిల్లలు చదివే విధంగా చర్యలు తీసుకోవాలని, పాఠశాలలో ప్రత్యేకంగా రీడింగ్ పిరియడ్ ఉండాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 వేల ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి జిల్లా నుంచి గ్రంథాలయాల ఏర్పాటు కోసం 150 నుండి 200 పాఠశాలలను గుర్తించాలని కలెక్టర్ లను ఆమె ఆదేశించారు. గ్రంథాలయాల్లో పిల్లల పరిజ్ఞానం పెంచే విధంగా కథలు పుస్తకాలు, బేసిక్స్ అధ్యయన పుస్తకాలు అందుబాటులో పెడతామని అన్నారు. నవంబర్ చివరి నాటికి పాఠశాలల్లో గ్రంథాలయాలను సిద్ధం చేయాలని



సూచించారు. రంగారెడ్డి, హైదరాబాద్ మేడ్చల్ జిల్లాలలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వాలంటీర్లు సైతం భాగస్వామ్యం చేస్తూ పిల్లల ప్రమాణాలు పెంచే విధంగా ప్రణాళిక తయారు చేసామని అన్నారు. 14 జిల్లాలో మెట్రో విధానం ద్వారా ఉపాధ్యాయుల హాజరు నమోదు చేస్తున్నామని , మిగిలిన జిల్లాలో సైతం త్వరలో అమలు చేస్తామని అన్నారు. ప్రైవేటు పాఠశాలల కంటే మన ప్రభుత్వ పాఠశాలల్లో మంచి విద్యాప్రమాణాలు, అనుభవం కల్గిన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అధికారులు సమన్వయంతో పనిచేసి మార్చి 2023 నాటికి ప్రాథమిక విద్యా ప్రమాణాలో విప్లవాత్మక మార్పులు సాధించాలని విద్యాశాఖ కార్యదర్శి అన్నారు. అనంతరం రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లాలో అమలు చేసి మంచి ఫలితాలు సాధించిన నమునాలను వివరించారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ విద్యా శాఖాధికారు లతో తొలిమెట్టుపై సమీక్షించారు. జిల్లాలో ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ విద్యా ప్రామాణాలు పెంపొందించుటకు కృషి చేయాలని ఆదేశిం చారు. పాఠశాలల్లో మండల విద్యాధికారులు, మండల నోడల్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ పురోగతిని పర్యవేక్షించాలని సూచించారు. విద్యా ప్రమాణాలు మెరుగుపరచడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు ఓపికతో సేవలు అందించాలని కలెక్టర్ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, డిఇఓ యాదయ్య, ఈఈ టీఎస్ ఎంఐడిసి నాగశేషు, మండల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# మంత్రి పువ్వాడపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు..

- శిథిలావస్థలో ఉన్న మున్సిపల్ భవనం కూల్చే అధికారం వారికి ఉంది.
- గడువు ముగిసినా ఉండటం మీ తప్పు.. పై ఆ స్థలం మాది అని కోర్టుకు వెళ్లడం హాస్యాస్పదం..
- మీదే అయితే ఇన్నాళ్లు మున్సిపాలిటీకి ఎందుకు అద్దె కట్టారు..
- విలేకరుల సమావేశంలో మైనార్టీ జిల్లా నాయకులు.




**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 13(విజయంన్యూస్):** ఖమ్మం వైరా రోడ్డులో గల మున్సిపల్ కాంప్లెక్స్ ను ఆయా శాఖ కుల్చివేయడంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రోత్సాహం ఉందంటూ కొందరు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను జిల్లా మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్ తీవ్రంగా ఖండించారు. గురువారం ఖమ్మం వీడీయోస్ కాలనీ లోని మంత్రి పువ్వాడ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తాజుద్దీన్, షంషుద్దిన్, షమ్ము, సలీం లు మాట్లాడారు. శిథిలావస్థలో ఉన్న మున్సిపల్ భావనలను కూల్చే అధికారం మున్సిపాలిటీకి ఉంటుందని, వారి అధికారానికి అడ్డుగా వెల్లిందే కాకుండా ఆయా మున్సిపల్ స్థలం మాది అంటూ మున్సిపల్ కమిషనర్ పై కోర్టు కి వెళ్ళడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.గత ఏడాది ఆయా దుకాణం దారులు కోర్టుకు వెళ్లి స్టే తెచ్చారని, స్టే గడువు పూర్తి అయిన కారణంగా మున్సిపల్ శాఖ, రెవెన్యూ శాఖ సంయుక్తంగా అనేక మార్లు దుకాణం దారులకు సమయం ఇచ్చినా స్పందించకపోవడంతో హై నుండి ఉత్తర్వుల ప్రకారం కూల్చేశారని ఇందులో తప్పేముంది అని ప్రశ్నించారు. మున్సిపల్ కాంప్లెక్స్ కుల్చివేయడానికి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారికి ఎంటి సంబంధం అని ప్రశ్నించారు. దుకాణందారులు, మున్సిపల్ శాఖ మధ్య జరిగే ఈ లావాదేవీల మధ్య మంత్రి పువ్వాడ ను బద్నాం చేయడం ఎందుకని ప్రశ్నించారు.దుకాణం లు కిరాయికి తీసుకుని తమ వ్యాపారాలు చేసుకుంటూ, లబ్దిపొందింది మీరు.. ఆయా కాంప్లెక్స్ శిథిలావస్థకు చేరడంతో గత సంవత్సరంలోనే మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది.. ప్రజా రక్షణ చర్యల్లో భాగంగా మున్సిపల్ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది.. వ్యాపారులు ఆయా అంశం ను తప్పుదోవ పట్టించి కోర్టుకు వెళ్లి స్టే తెచ్చారు.. ఈలోగా జరగరాని ఏదైనా ప్రమాదం జరిగితే దానికి బాధ్యులు ఎవరు..? వారి కుటుంబాలకు ఎం సమాధానం చెప్పాలి అని ప్రశ్నించారు.దుకాణం గడువు ముగిసిపోయినప్పటికి ఖాళీ చేయాల్సి ఉండి కూడా చెయ్యకుండా కాలయాపన చేస్తూ, కోర్టుల చుట్టూ తిరుగుతూ వ్యతిరేక కార్యకలాపాలకు కారణం అయ్యింది మీరూ.. అది వదిలేసి వ్యక్తులపై నిందలు మోపి మీరు ఏం సాధిస్తారు అని అన్నారు. మీరు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా మరో వ్యక్తిపై నిందలు వేయడానికి సిగ్గు ఉండాలని అన్నారు. వైరా రోడ్డులో గల శిథిలావస్థలో ఉన్న మున్సిపల్ కాంప్లెక్స్‌లను తొలగించాలని గత రెండు సంవత్స రాలుగా ప్రతి ఒక్క దుకాణం దారుడికి నోటీస్ లు ఇస్తున్నారని, ప్రతి విషయం మౌఖికంగా సమాచారం ఇస్తున్నప్పటికి మాకు సమాచారం ఇవ్వకుండా కూల్చేశారు అని వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మున్సిపల్ శాఖ కు సంబందించిన ఆయా స్థలం మాది అంటు కొందరు మున్సిపల్ కమిషనర్ పై కోర్టుకు వెళ్ళడం సరికాదని, ఆయా స్థలం మేదే అయితే ఇన్నాళ్లు మున్సిపాలిటీ కి ఎందుకు అద్దె కట్టారో చెప్పాలన్నారు. ముస్లింలకు ఖమ్మం నగరంలో అనేక రకాల ఉపాధి, ఉద్యోగ, వ్యాపార అవకాశాలు కల్పించారని, ముస్లిం సమాజ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారన్న విషయం గుర్తించాలన్నారు. ఖమ్మం నగరాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న మంత్రి పువ్వడపై అసంబద్ధంగా మాట్లాడటం మీకు తగదని అన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

- నీరు కారుతున్న ప్రభుత్వ లక్ష్యం
- వందల క్వింటాల్లో పట్టుబడుతున్న రేషన్ బియ్యం



**మణుగూరు అక్టోబర్ 13 (విజయం న్యూస్):** పేదల బియ్యం ఏదేచ్ఛగా నల్ల బజారుకు తరలిపోతున్నాయి. దీంతో ప్రభుత్వ లక్ష్యం నీరు గారుతోంది. తిండికి కూడా ఇబ్బంది పడే పేదలకు అందించాల్సిన బియ్యం వ్యాపారుల పాలవుతున్నాయి. అధికారులు ఎన్నిసార్లు నల్ల బజారుకు తరలిపోతున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నా.. ఈ వ్యవహారం ఆగడం లేదు. ప్రభుత్వం ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి పేదల కోసం అందిస్తున్న బియ్యం కొందరు అక్రమార్కుల కారణంగా పక్కదారి పడుతున్నాయి. తిండికి కూడా ఇబ్బంది పడే పేదలకు సహకరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం వందల కోట్లు వెచ్చించి సరఫరా చేస్తున్న రేషన్ బియ్యం కొందరి వ్యాపారులకు వరంగా మారుతున్నాయి. సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో పర్యవేక్షించకపోవడం వల్లే ఈ అక్రమ దందా కొనసాగు తుందని విమర్శలు ఉన్నాయి. అప్పుడప్పుడు అందుతున్న సమాచారం మేరకు సంబంధిత అధికారులు రేషన్ బియ్యాన్ని పట్టుకుంటున్నారు. ఇలా పట్టుకుంటున్న బియ్యమే. వందల క్వింటాలకు చేరుకుంటుంటే.. అధికారుల కంటపడకుండా నల్ల బచారుకు తరలి పోయే బియ్యం ఎన్నుంటాయి అన్న ప్రశ్నలు సర్వత్ర ఉత్పన్నమవు తున్నాయి. పేదల బియ్యం నల్లబజారుకు తరలిపోకుండా.. ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. బుధవారం రాత్రి మణుగూరు ఎస్ఐ రాజ్ కుమార్ మండలంలోని సమితి సింగారం పంచాయతీ పరిధిలో బుధ వారం అర్ధరాత్రి అశోక్ లేలాండ్ వాహనంలో తరలిపోతున్న సుమారు 40 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పక్క సమాచారంతో పట్టుకొని వాహనాన్ని డ్రైవర్ను అదుపులోకి తీసుకొని వాహనాన్ని సీజ్ చేసి రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులకు అప్పజెప్పి కేసు నమోదు చేశామన్నారు ప్రభుత్వం ప్రజలకు అందజేస్తున్న ఉచిత రేషన్ బియ్యాన్ని ఎవరైనా నల్ల బజార్‌కు తరలిస్తే కఠినచర్య తప్పవని ఎస్ఐ రాజ్ కుమార్ హెచ్చరించారు.

# మహిళా రివ్యూ మీటింగ్లో పురుషులు అత్యుత్సాహం తగదు

- రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిని ప్రశ్నించడాన్ని ఖండిస్తున్నాం
- జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య



**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 13(విజయంన్యూస్):** మహబూబ్ నగర్‌లో జరిగిన జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాల్ల రివ్యూ మీటింగ్ లో అర్హత లేని పురుషులు పాల్గొని అత్యుత్సాహం ప్రదర్శించడం దారుణమని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మండిపడ్డారు. దీన్ని అన్ని డీసీసీ మహిళ కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. మహిళా కాంగ్రెస్ లో ఏమైనా అంతర్గత విభేదాలు ఉంటే మాకు మేమే పరిష్కరించుకొగలమని అన్నారు. మహిళా కాంగ్రెస్ రివ్యూ మీటింగ్లో పురుషులు మాట్లాడి రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావుని ప్రశ్నించడం తప్పని ఈ విషయంలో ఆమెకు అండగా ఉంటామని పేర్కొన్నారు.ముందు ముందు కూడా మహిళా కాంగ్రెస్ మీటింగులో పురుషుల జోక్యం చేసుకోకుండా ఉండాలని అన్నారు. లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కొక తప్పదని హెచ్చరించారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన

# చేగొమ్మ విద్యార్థిని ఉమామహేశ్వరి



**కూసుమంచి, అక్టోబర్ 13(విజయంన్యూస్):** ఖోఖో ఆటలకు కేరాఫ్ అడ్రస్ చేగొమ్మ ఉన్నత పాఠశాల. ఆ పాఠశాలలో చదువుకున్న ఎందరో విద్యార్థులు క్రీడాపోటీల్లో అద్భుతంగా రాణించి జాతీయస్థాయిలో ప్రతిభ కనబర్చిన పరిస్థితి ఉంది. ముఖ్యంగా ఖోఖో పోటీల్లో పదుల సంఖ్యలో జాతీయ స్థాయి క్రీడాకారులు ఆ గ్రామంలో ఉన్నారంటే నమ్మాల్సిందే. అలాంటి ప్రతిభ కల్గిన ఆ పాఠశాల నుంచి మరో అణిముత్యం జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైంది. 9వ తరగతి చదువుతున్న దొంతు ఉమామహేశ్వరి ఇటీవలే మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఖోఖో పోటీల్లో అద్భుతంగా రాణించింది. దీంతో ఆమెను అక్కడ పీఈటీలు జాతీయ స్థాయికి ఎంపిక చేశారు. అతి త్వరలో ఇతర రాష్ట్రాల్లో జరిగే జాతీయ స్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొననుంది. ఈ సందర్భంగా చేగొమ్మ ప్రధానపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారి బి.వి.రామాచారి, వ్యాయమ ఉపాధ్యాయురాలు కవితను, విద్యార్థిని ఉమామహేశ్వ రిని, ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.

# మతోన్మాదులను దేశం నుండి తరిమేద్దాం

- సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్

**ఖమ్మం రూరల్, అక్టోబర్ 13(విజయంన్యూస్):** మానవాళికి ప్రమాదకరంగా మారిన మతోన్మాద బిజెపిని దేశం నుంచి తరిమేద్దామని సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ అన్నారు. గురువారం మండలంలోని గూడూరుపాడు గ్రామంలో ఈనెల 14న జరుగునున్న 24వ జాతీయ మహాసభల జయప్రదం



కోరుతూ జన సమీకరణలో భాగంగా అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జాతీయ మహాసభలు అన్ని శాఖల నుంచి కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు అందరూ ఐక్యంగా కదలిరావాలని పిలుపునిచ్చారు. దేశ సమగ్రత సమైక్యత పేద ప్రజల హక్కుల కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరుల ను గుర్తు చేసుకోవాలన్నారు . నేటి పాలకులు పెంచి పోషిస్తున్న మతోన్మాదాన్ని తరిమికొట్టడంలో కమ్యూనిస్టు ల పాత్ర ప్రధానమైందన్నారు. భగత్ సింగ్ ల కనకన మండుతూ యువత కంకణ బదులు కావాలన్నారు. నేడు జరిగే జాతీయ మహాసభల ప్రదర్శనలో ప్రతి కార్యకర్త ఎర్ర చొక్కా, మహిళలు ఎర్ర చీర ధరించి పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి మారుతి రామారావు, బండి మాధవరావు ,పల్లపాటి అప్పారావు, కర్ణం చిన్న ఉపేందర్, బండి వెంకటయ్య , కరణం కోటేశ్వరరావు ,ఎర్రబోయిన కొండలరావు, మారుతి నాగరాజు ,కట్ల ఉపేందర్, గోపి, దేశ వెంకటేష్, అద్దంకి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# బోడమంగ్తి కుటుంబానికి మంత్రి అర్థిక చేయూత



**రఘునాథపాలెం-విజయంన్యూస్:** రఘునాదపాలెం మండలం మంచుకొండ గ్రామానికి చెందిన బోడ మగ్తి (60) మృతి పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు.ఈ మేరకు మంత్రి పువ్వాడ ఆయా కుటుంబానికి రూ.5వేల ప్రకటించారు.. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయా రూ.5వేల ను తన వ్యక్తిగత సహాయకుడు సీహెచ్ రవి కిరణ్ చేత గురువారం ఆయా కుటుంబానికి అందజేశారు. తక్షణం స్పందించి తక్షణ ఆర్థిక సహకారం అందించిన మంత్రి పువ్వాడ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వీరు నాయక్, మందడపు నరసింహా రావు, ఆత్మ చైర్మన్ లక్ష్మణ్ నాయక్, ఎంపీటీసి రాణి శంకర్ తదితరులు ఉన్నారు.



## వాహన తనిఖీలు చేసిన ఎస్ఐ రమణారెడ్డి

**బూర్గంపహాడ్ అక్టోబర్ 13 (విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం కేంద్రం ప్రధాన కూడలిలో, మండల పరిధిలో పలుచోట్ల స్థానిక ఎస్సై రమణారెడ్డి యువతకు, ఆటో డ్రైవర్లకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రమణారెడ్డి మాట్లాడుతూ ఆన్లైన్ మోసాల గురించి, సైబర్ క్రైమ్ ఎవెరనెస్, ట్రాఫిక్ రూల్స్, పట్టణంలో జరుగుతున్న అక్రమాల పలు మోసాల గురించి వివరించారు. ముఖ్యంగా యువత ద్విచక్ర వాహనాలు నడిపెటప్పుడు హెల్మెట్ తప్పని సరిగా పెట్టుకోవాలని, త్రిబుల్ రైడింగ్ చేయొద్దని, ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపొద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ పాపయ్య, కానిస్టేబుల్ నాయుడు, రవికుమార్ యువత కళాశాల విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, ప్రయాణికులు పాల్గొన్నారు.

## 17న తల్లాడ నుంచి సత్తుపల్లి వరకు జరుగు ర్యాలీని జయప్రదం చేయండి

- ఎమ్మెల్యే సండ్ర

**కల్లూరు అక్టోబర్ 13 (విజయం న్యూస్):** కల్లూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో టిఆర్ఎస్ మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది.ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడు తూ...తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని అన్నారు. యావత్ భారతదేశం బంగారు భారతంగా వార్దిల్లాలనే కాంక్షతో టిఆర్ఎస్ పార్టీనీ జాతీయ పార్టీగా రూపాంతరం చెందే విధంగా అవతరించిందని అన్నారు.ముఖ్యంగా మన ఖమ్మం జిల్లాకు చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్తలు బండి పార్థసారథిరెడ్డి, వద్దిరాజు రవిచంద్రలకు జిల్లాలో ఒకే సారి రెండు రాజ్య సభ స్థానాలు ఇవ్వడం గొప్ప విషియమని అన్నారు.అందుకుగాను కృతజ్ఞతగా ఇరువు రు రాజ్యసభ



సభ్యులు మొదటి సారి సత్తుపల్లి నియోజకవర్గానికి విచ్చేస్తున్న సంద ర్భంగా అభినందనలు తెలుపుతూ...ఈనెల 17న సత్తుపల్లిలో భారీర్యాలీ, బహిరంగ సభ ఏర్పాటు చేయదలచామని,తల్లాడ నుంచి సత్తుపల్లి వరకు బారీ మోటార్ సైకిల్ ర్యాలీ ఉంటుందని,టిఆర్ఎస్ శ్రేణులు, ప్రజలను ఉద్దేశించి రాజ్యసభ సభ్యులు మాట్లాడతారని అన్నారు.మండల కేంద్రాల్లో శ్రేణులు ఘన స్వాగతం పలకనున్న దృష్ట్యా అన్ని గ్రామాలు, మండల కేంద్రాల్లోనూ టిఆర్ఎస్ ప్రజాప్రతిని ధులు, ముఖ్య నాయకులు,కార్యకర్తలు, అభిమానులు అందరూ భారీగా తరలివచ్చి, భహిరంగసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ బీరవల్లి రఘు, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, రైతు సమన్వయ సమితి ప్రతినిధులు లక్కినేని రఘు,చందర్రావు, ఏఎంసి వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు,తదతరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ సభ్యత్వ ప్రమాదబీమా పత్రాలను అందించిన కాంగ్రెస్ నేత

**కూసుమంచి, అక్టోబర్ 13(విజయంన్యూస్):** కూసుమంచి మండలంలోని గంగబంద తండా గ్రామ పంచాయితీ శివారు బోటిమీదతండా నివాసి అయినా వాడిత్య భక్క్య ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించగా, ఆయ నకు కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం ఉంది. దీంతో అందుకు సంబంధించిన ప్రమాద కాగితాలు, ఎఫ్ఐఆర్, పీఎంఆర్ను ప్రమాదబీమా కోసం కాంగ్రెస్ పార్టీ గాంధీ భవన్ లో డాక్యుమెంట్ పత్రలు గ్రామ శాఖ అధ్యక్షులు వడిత్య సుందర్ నాయక్ గురువారం అందజేశారు.



గాంధీ భవన్ ఇన్ చార్జ్ కి అందజేసి త్వరగా ప్రమాదబీమా మొత్తాన్ని అందించే విధంగా ప్రయత్నం చేయాలని, కష్టాల్లో ఉన్న నిరుపేదలను కాపాడాలని కోరారు.







## ఖమ్మం పట్టణంలో రెచ్చిపోతున్న దొంగలు

- ఒంటరిగా ఉన్న మహిళలనే లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న దుండగులు
- వరస దొంగతనాలతో పోలీసులు అప్రమత్తం

**ఖమ్మం-విజయంన్యూస్:** దొంగలు రూట్ మార్చారు.. అర్ధరాత్రి ఒంటరి నివాస ఇండ్లను టార్గెట్ గా చేసుకుని దొంగతనాలు చేసే దుండగులు మోటర్ సైకిళ్ల తో వచ్చి పట్టపగలే ఒంటరిగా నడిచే మహిళల మెడలో ఉన్న గొలుసులను చోరి చేసే పరిస్థితి వచ్చింది..

అప్పటికి పోలీసులు పట్టుకుంటున్నారనే ఆలోచనతో అప్ డేట్ అయిన పోలీసులు రూట్ మార్చారు. పల్లెటూర్లను కాకుండా పట్టణాలను, ఒంటరిగా ఉండే మహిళలను టార్గెట్ గా చేసుకుని చోరీలకు పాల్పడుతున్నారు. నిఘా నేత్రాలున్నప్పటికి ఎలాంటి వణుకుబెణుకు లేకుండా దర్జాగా చోరీలకు పాల్పడుతున్నారు. పోలీసులకే సవాల్ విసురుతున్నారు.

**ఖమ్మం నగరంలో**

పట్ట పగలే వరుస దొంగతనాలతో హడలెత్తుతున్నారు స్థానికులు.. ఖమ్మంలో ప్రతిరోజు ఏదో ఒక చోట చైన్ స్నాచింగ్లు జరగడం పరిపాటిగా మారింది. మొన్నటికీ మొన్న కాల్వొడ్డులో వృద్ధురాలు మెడలో గొలుసు దొంగిలించిన ఘటన మరువకముందే తాజాగా నగరంలోని కమాన్ బజార్లో ఒంటరిగా ఉంటున్న వృద్ధురాలి ఇంట్లోకి జొరబడి మెడలో ఉన్న దాదాపు ఐదు తులల బంగారు గొలుసు ఎత్తుకెళ్లిన దుండగుడు.కమాన్ బజార్లో నివాసం ఉంటున్న గార్లపాటి జగన్ ఇంట్లో తల్లి శారద మెడలో నుంచి గొలుసు లాక్కెళ్లాడు. గొలుసు విలువ సుమారు 2లక్షలు ఉంటుందని అంటున్న వృద్ధురాలి బందువులు. కేసు నమోదు చేసి సి సి ఫుటేజ్ ఆధారంగా వన్ టౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కేశ్వాపురం సర్పంచ్ మృతి

- హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి

**(కూసుమంచి-విజయం న్యూస్):** ఖమ్మం జిల్లా,కూసుమంచి మండలం కేశవాపురం గ్రామ పంచాయతీ సర్పంచి తాళ్లూరి వెంకటేశ్వర్లు(65) గురువారం మృతి చెందారు. సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ లో



చికిత్స పొందుతున్న ఆయన ఉదయం తుది శ్వాస విడిచారు. గత రెండు రోజుల క్రితం తమ పోలం వద్దకు నీళ్ళు చూసేందుకు వెళ్ళిన వెంకటేశ్వర్లు ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడ్డారు. దీంతో తీవ్రంగా గాయపడిన వెంకటేశ్వర్లను కుటుంబసభ్యులు ఖమ్మం లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా ఆయన పరిస్థితి విషమంగా ఉందంటంతో వైద్యులు హైదరాబాద్ కు రిఫర్ చేశారు. దీంతో హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రికి తరలించగా వైద్యసేవలు పొందుతున్న వెంకటేశ్వర్లు గురువారం ఉదయం తుది శ్వాస విడిచారు. ఆయన 2019లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా టీఆర్ఎస్ అభ్యర్థిగా విజయం సాధించారు. ఆయన కుమారుడు చేగొమ్మ సోసైటీ చైర్మన్గా పనిచేసి, ప్రస్తుతం ఎడ్యుకేషన్ బోధనలో ఉన్నారు. అయితే ఈ విషయం తెలుసు కున్న పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పార్లమెంటరీ పార్టీ నేత నామా నాగేశ్వరరావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కూసుమంచి మండలం సర్పంచులు, అధికారులు, అధికార పార్టీకి చెందిన నాయకులు సంతాపం ప్రకటించారు.మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆయన తనయుడు తుమ్మల యుగేందర్ సర్పంచ్ కుమారుడు తాళ్లూరి స్రుజన్ కుమార్ కు పోన్ చేసి ప్రగాడ సానుభూతి వ్యక్తం చేశారు. చనిపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. అయితే శుక్రవారం అంత్యక్రీయలు ఆయన స్వగ్రామం కేశ్వాపురం గ్రామంలో జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరుకానున్నారు.



## విధుల్లో చేరిన వీఆర్ఏలు

- సీఎస్ హామితో సమ్మె విరమణ
- సహకరించిన వారందరికి ధన్యవాదాలు తెలిపిన వీఆర్ఏలు

**కూసుమంచి, అక్టోబర్ 13(విజయంన్యూస్):** గత 80 రోజులుగా నిరవధిక సమ్మె చేసిన వీఆర్ఏలు గురువారం సమ్మె విరమించి విధుల్లో చేరారు. వీఆర్ఏల రాష్ట్ర జేఏసీతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ బుధవారం సాయంత్రం చర్చలు జరిపారు.ఈ చర్చలు సఫలం కావడంతో వీఆర్ఏలు సమ్మెను విరమించారు. కూసుమంచి మండల వీఆర్ఏల అధ్యక్షుడు దారా శ్రీనివాసరావు మాట్లాడుతూ సిఎస్ గారితో చర్చల్లో ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీలైన వీఆర్ఏలందరికీ పేస్కేల్, అర్హత కలిగిన వీఆర్ఏలకు ప్రమోషన్లు, 55 సంవత్సరములు నిండిన వీఆర్ఏ లకు వారి స్థానంలో వారసులకు ఉద్యోగాలు కల్పించడం వంటి వాటిని నెరవేరుస్తామని సీఎస్ హామీ ఇచ్చారని తెలిపారు.ప్రస్తుతం మునుగోడు ఉప ఎన్నిక కోడ్ ఉన్నందున దాని అనంతరం ఈ హామీలన్నిటిని నెరవేరుస్తామని చెప్పారన్నారు. అంతేగాక సమ్మె కాలంలో వీఆర్ఏల పై పెట్టిన కేసులను ఎత్తివేస్తామని 30% పి ఆర్ సి ని కల్పిస్తామని కూడా చెప్పారని అన్నారు.గౌరవ ముఖ్యమంత్రి గారి మీద, గౌరవ సి ఎస్ గారి మీద నమ్మకంతో సమ్మెను విరమిస్తున్నామని



తెలిపారు. సమ్మెలో పాల్గొన్న ప్రతి వీఆర్ఏ కు మండల కమిటీ తరఫున ధన్యవాదములు, శుభాకాంక్షలు చెప్పారు. గురువారం వీఆర్ఏలందరూ తహసీల్దార్ గారికి తెలియపరుస్తూ విధులలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల వీఆర్ఏలు మాట్లాడుతూ 80 రోజుల సమ్మె కాలంలో వారికి సంఘీభావం తెలిపిన వివిధ పార్టీలకు, సంఘాలకు, ఉద్యోగులకు, ప్రజలకు, సహకరించిన అధికారులకు, నాయకులకు, మీడియా ప్రతినిధులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల మండల ఉపాధ్యక్షుడు రమేష్, కార్యదర్శి అన్వర్ పాషా, ట్రెజరర్ రవికుమార్,అనిల్ కుమార్ మరియు మండల వీఆర్ఏలందరూ పాల్గొన్నారు.



## టిఆర్ఎస్ నుంచి సిపిఐ పార్టీలోకి చేరికలు

**ఖమ్మం రూరల్, అక్టోబర్ 13(విజయంన్యూస్):** ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం టిఆర్ఎస్ పార్టీ నుంచి నాలుగు కుటుంబాలు సిపిఐ పార్టీలో గురువారం చేరాయి. ఖమ్మం జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి పార్టీ జెండాలను కప్పి సాదరంగా వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో జాయిన్ అయిన ఆరేంపుల నరేష్ ,బంక మధు , అట్లూరి వినయ్, బచ్చలకూర వంశీ మాట్లాడుతూ... టిఆర్ఎస్ పార్టీలో ఉన్న భ్రమలను తొలగిపోవడంతో తమ మాతృ పార్టీలోకి తిరిగి వచ్చామన్నారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధిలో తాము కూడా భాగస్వాములుగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కరరావు సిపిఐ మండల సమితి సభ్యులు మిడకంటి పెద్ద వెంకటరెడ్డి, దండి రంగారావు, వెన్నం భాస్కరరావు , గ్రామ కార్యదర్శి రామిడి రమేష్, సహాయ కార్యదర్శి మేళ్లచెరువు రవి, యువజన సంఘం నాయకులు మేళ్లచెరువు సాయి, ఏపూరి గోపి, ఘనపరపు రవి, ఏర్పుల బాలు తదితరులు పాల్గొన్నారు

## ఉచిత చేప పిల్లలను వైరా రిజర్వాయర్‌లో విడుదల చేసిన స్థానిక శాసనసభ్యులు లావుడియ రాములు నాయక్

**వైరా అక్టోబర్ 13 (విజయం న్యూస్):** వైరా రిజర్వాయర్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ద్వారా ఇస్తున్నటువంటి ఉచిత చేప పిల్లలను వైరా చేపల సొసైటీ అధ్యక్షులు ఎస్కే రహీం మరియు చేపల సొసైటీ వారి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు లావుడియ రాములు నాయక్ ప్రజా ప్రతినిధులతో కలిసి రిజర్వాయర్ నందు విడుదల చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కలవకుంట్ల చంద్రశేఖర రావు నేతృత్వంలో దినదినాభివృద్ధి సాగుతుందని రాబోయే రోజులలో అన్ని కులవృత్తులు గాని చేతివృత్తులు గాని అందరికీ కూడా అన్ని ఫలాలు అందుతాయని



ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో వారితోపాటు తెలంగాణ రాష్ట్ర మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్,మునిసిపల్ చైర్మన్ శ్రీ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ శ్రీ ముల్లపాటి సీతారాములు,మార్కెట్ చైర్మన్ శ్రీ బీడీకే రత్నం, వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీ కోసూరు శ్రీనివాసరావు ,వైరా పట్టణ అధ్యక్షులు దార్న రాజశేఖర్ ,జిల్లా దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునురావు, ఎంపీపీ వేల్పుల పావని జడ్పిటిసి నంబూరి కనకదుర్గ జడ్పీ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్ మొహమ్మద్, మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ మిట్టపల్లి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు గుమ్మా రోశయ్య, మచ్చా బుజ్జి, రాయల పుల్లయ్య, చాపల సొసైటీ అధికారులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై రమణారెడ్డి ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**బూర్గంపహాడ్ అక్టోబర్ 13 (విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం కేంద్రం ప్రధాన కూడలిలో, మండల పరిధిలో పలుచోట్ల స్థానిక ఎస్సై రమణారెడ్డి యువతకు, ఆటో డ్రైవర్లకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రమణారెడ్డి మాట్లాడుతూ ఆన్లైన్ మోసాల గురించి, సైబర్ క్రైమ్ ఎవెరనెస్, ట్రాఫిక్ రూల్స్, పట్టణంలో జరుగుతున్న అక్రమాల పలు మోసాల గురించి వివరించారు. ముఖ్యంగా యువత ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పని సరిగా పెట్టుకోవాలని, త్రిబుల్ రైడింగ్ చేయొద్దని, ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపొద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ పాపయ్య, కానిస్టేబుల్ నాయుడు, రవికుమార్ యువత కళాశాల విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, ప్రయాణికులు పాల్గొన్నారు.




# మునుగోడులో దమ్ము చూపిన ఎమ్మెల్యే కందాళ

- **టీఆర్ఎస్ అభ్యర్థి నామినేషన్ కు భారీగా తరలిన కందాళ ఇంచార్జ్ క్లస్టర్**
- **భారీ మోటర్ సైకిల్, ఆటో ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే కందాళ**



**కూసుమంచి, అక్టోబర్ 13(విజయంన్యూస్):** పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఎక్కడ ఉన్న తన దమ్మును చూపిస్తున్నారు. పాలేరు నియోజకవర్గంలో ఆపదకాలంలో అవసరానికి అర్థిక సహాయం చేస్తూ, పార్టీ కార్యక్రమానికి వేలాధి వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించే పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మునుగోడులో కూడా తన ఇంచార్జ్ గ్రామాల నుంచి భారీగా జన సమీకరణ చేశారు. టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి వందలాధి మోటర్ సైకిళ్లు, ఆటోల ద్వారా బయటకు రావడంతో భారీ మోటర్, ఆటో ర్యాలీని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. గుండ్రాపల్లి,చామలపల్లి,చొప్పవారిగూడెం గ్రామాల నుంచి బీఆర్ఎస్, సీపీఐ,సిపిఎం నాయకుల బైక్ ర్యాలీని నిర్వహించి చుండూరులో జరిగే నామినేషన్ కార్యక్రమానికి హాజరైయ్యారు. సుమారు రెండు కిలోమీటర్ల పాటు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ మునుగోడులో టీఆర్ఎస్ అభ్యర్థిని కచ్చితంగా సీఎం కేసీఆర్ చేసిన అభివద్దే గెలిపిస్తుందన్నారు. భారీ మెజారిటీతో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట ప్రభాకర్ రెడ్డి అద్భుతమైన విజయం సాధిస్తారని, సీఎం కేసీఆర్ కు గిఫ్ట్ ఇవ్వబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ టీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎంపీపీలు బానోతు శ్రీనివాస్ నాయక్, బోడా మంగిలాల్, రామసహాయం బాలక్రిష్ణారెడ్డి, బెల్లం వేణు, ఉన్నం బ్రహ్మయ్య తదితరులు హాజరైయ్యారు.

## ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీ ఆగడాలపై బీఎస్పీ ధర్నా, రాస్తారోకో

**ఖమ్మం, అక్టోబర్ 13(విజయంన్యూస్):** ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీ ఆగడాల పై బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం శ్రీశ్రీ సర్కిల్ వద్ద ధర్నా,రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ రాష్ట్ర



కార్యదర్శి బుర్ర ఉపేంద్ర సాహు, జిల్లా ఇన్చార్జ్ కర్రీ కృష్ణ లు మాట్లాడుతూ ఖమ్మం నగరంలోని ప్రైవేట్ ఫైనాన్స్ వారి ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయని పేర్కొన్నారు. కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామానికి చెందిన మాలోతు హుస్సేన్ ఖమ్మం శ్రీ శ్రీ సర్కిల్ వద్దగల కీర్తి ఆటో ఫైనాన్స్ వారి సలహా మేరకు ఆటో కొనుగోలు చేసి వారి వద్ద ఫైనాన్స్ తీసుకుని ప్రతి నెల కిస్తీలు క్రమం తప్పకుండా మొత్తం 1,80,000 చెల్లించాడని, అయినప్పటికీ హుస్సేన్ పేరు మీద ఆటో కాగితాలు మార్చకుండా నెలల తరబడి తిప్పించుకుంటున్నారని బాధితుల పేరు మీద ఆటో రిజిస్ట్రేషన్ చేయాలంటే మరొక(1,25,000) లక్షా పాతిక వేల రూపాయలు చెల్లిస్తేనే రిజిస్ట్రేషన్ చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని వాపోయారు. బాధితుల వాహనాలను ఫైనాన్స్ ఏజెన్సీల పేరుతో ఎలాంటి ఆథరైజేషన్ లేని వ్యక్తులపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వలన ఫైనాన్స్ కంపెనీ వారు రెచ్చిపోతున్నారని స్పష్టం చేశారు. వాహనదారులను రికవరీ ఏజెన్సీ పేరుతో ఎలాంటి ఆథరైజేషన్ లేని వ్యక్తులను బాధితుల ఇండ్లలో ఫంక్షన్లు పండుగలు జరిగేటప్పుడు వారి ఇంటి పై దాడి చేస్తూ పరువు తీస్తున్న ఫైనాన్స్ కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఫైనాన్స్ కంపెనీలు అమాయక వాహనదారులకు వారికి అర్థం కాని భాష వాడుతూ ఎలాంటి అప్లికేషన్ ను చదివి వినిపించ కుండా వారికి రాని భాషలో ప్రింట్ చేస్తూ వారికి ఇష్టం వచ్చినన్ని సంతకాలు తీసుకుని వేధింపులకు పాల్పడుతున్నారని చెప్పారు. అధిక వడ్డీలు వేస్తూ ఫైనాన్స్ చట్టాలను ఉల్లంఘించి బాధితులను వేధిస్తున్న కీర్తి ఫైనాన్స్ వారిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం ఖమ్మం నగరంలో ఆటో ఫైనాన్స్ కంపెనీ వారు ప్రభుత్వం వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా దందాలకు పాల్పడుతూ వాహనదారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు నగరంలోని అన్ని ఫైనాన్స్ ఆఫీసులను తనిఖీ చేసి ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకుపల్లి నాగేశ్వరరావు, బీఎస్పీ జిల్లా కార్యదర్శి బి ఉపేందర్, మిరియాల నాగరాజు,మాలోత్ హుస్సేన్,అరుణ్ ,సురేష్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో నాటక ప్రదర్శన...

- **రేపటినుండి పీకే ఓసి లో 53వ రక్షణ పక్షోత్సవాలు.**
- **నాటిక ప్రదర్శనకు సిద్ధమవుతున్న సింగరేణి కళాకారులు.**

**మణుగూరు అక్టోబర్ 13 (విజయ న్యూస్):** అక్టోబర్ 14వ తేదీ నుంచి 28వ తేదీ వరకు సింగరేణిలో ప్రారంభం కానున్న 53వ రక్షణ పక్షోత్సవాల సందర్భంగా పీకేఓసిని యాజమాన్యం ఆధ్వర్యంలో ఓసి-2ని, ఓసి-4 ని అత్యంత సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. భారీ



వర్షాలు పనులకు ఆటంకం కలిగిస్తున్నప్పటికీ వెనకడుగు వేయకుండా ఉద్యోగులు శ్రమిస్తున్నారు. గత నెల రోజులుగా గనులలో రోడ్లు క్షేత్ర స్థాయిలో ఇతర పనులు డంప్ యార్డ్లు వర్క్ షాపులు కార్యాలయాలు, క్యాంటీన్లు , భారీ యంత్రాలను ఎంతో అందంగా తీర్చిదిద్దడంతోపాటు పీకే ఓసి ప్రాజెక్ట్ అధికారి తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ నేతృత్వంలో రక్షణ చర్యలలో సింగరేణి ఉద్యోగులను కాంట్రాక్టు కార్మికులను చైతన్య పరిచేందుకు అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు, తనిఖీ లో భాగంగా ప్రమాదాల నివారణ, అగ్ని ప్రమాదాలను ఎలా నివారించాలి, అనుకొని ఆపద ఎదురైతే ఎలా తప్పించుకోవాలి, రెస్క్యూ సిబ్బంది ప్రదర్శన, రాత్రి వేళలో విద్యుత్ దీపాల అలంకరణ, భారీ యంత్రాల,విడిభాగాల ఎగ్జిబిషన్, అత్యంత సామర్థ్యం కలిగిన పంపు సెట్ లు కూడా ఏర్పాటు చేయనున్నారు, ఇటీవల యాజమాన్యం కొనుగోలు చేసిన 80 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన మల్టీ పర్పస్ కొమాట్స్ వాటర్ స్ప్రింక్లర్ ని కూడా ప్రదర్శనలో హైలైట్ కానున్నది పీకే ఓసి కళాకారుల బృందం ఆధ్వర్యంలో రేపు ఉదయం పీకే ఓసి ఆవ రణలో రక్షణ సందేశాత్మక "కనువిప్పు" నాటికను కూడా ప్రదర్శించనున్నారు. రక్షణ తనిఖీ బృందం తో పాటు ఏరియా అధికారులు పీకే ఓ సి ఉద్యోగులు కార్మికులు ఈ నాటికను తిలకించే విధంగా ఏర్పాటు చేశారు, ఈ నాటిక రచన దర్శకత్వం ఎస్ డి నా సర్ పాషా రచించగా కళాకారులుగా మహి వికేందర్, జంగం రాజ్ కుమార్, జర్పుల రాము, కొత్త సత్యనారాయణ, గంధం దేవవరం, కనక లక్ష్మి, మాధురి లు నటించనున్నారు.



# విద్యార్థులు చదువులో రాణించాలని

**కామేపల్లి అక్టోబర్ 13(విజయం న్యూస్):** ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చదువులో రాణించాలని గరిడేపల్లి గ్రామ సర్పంచ్ ధారావత్ రాంజీ, ప్రధానోపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం గరిడేపల్లి పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన యూనిఫామ్ దుస్తులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, మంచిగా చదువుకొని క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ డి. రాజ్ కుమార్, ఉపాధ్యాయులు దేవా సింగ్, బి. శ్రీనివాస్ రావు అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాలకు దీటుగా గ్రామాలను అభివృద్ధి చేయడమే నా లక్ష్యం ఎమ్మెల్యే వనమా

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 13 (విజయం న్యూస్):** లక్ష్మీదేవి పల్లి మండలం లో హమాలీ కాలనీ, చాతకొండ , సాటివారిగూడెంలలో, సుమారు 30 లక్షలతో సిమెంట్ రోడ్లకు ఎమ్మెల్యే వనమా గురువారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ దేశానికి పల్లెటూర్లో పట్టుకొమ్మలని పట్టణాలకు దీటుగా



పల్లెటూర్లను అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని ఎమ్మెల్యే వనమా అన్నారు. అనేకమైన నిధులతో గ్రామాలలో సిమెంట్ రోడ్లు సైడ్ డ్రైన్లో మంచినీటి సౌకర్యం కల్పిస్తున్నామని ఎమ్మెల్యే వనమా అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు లక్ష్మీదేవి పల్లి ఎంపీపీ భూక్యాసోన మార్కెట్ కమిటీ చైర్మన్ బొక్కా రాంబాబు ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య ఎంపీటీసీ భద్రమ్మ కో ఆప్షన్ సభ్యులు జక్కుల సుందర్ సర్పంచులు భూక్య పద్మ, పుణ్యం సంధ్య, చింత సుజాత, బాదావత్ అనూష, ఉప సర్పంచ్ లగడపాటి రమేష్ ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్ ఉర్దూ ఘర్ షాది ఖానా కో ఆర్డినేటర్ ఎండి యాకూబ్ పాషా, వార్డ్ మెంబర్లు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళలు మరియు ఎంపీడీవో ఎండిఓ ఏఈలు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పిడుగు పాటుకు మహిళ మృతి

- **గ్రామంలో విషాద ఛాయలు**

**కారేపల్లి అక్టోబర్13 (విజయం న్యూస్):** పిడుగుపాటుకు మృతి చెందిన ఘటన సింగరేణి మండల పరిధిలోని బల్లునగర్ తండాలో చోటుచేసుకుంది. బల్లునగర్ తండాకు చెందిన బాణోతు శాంతి(32), భర్త భావ్ సింగ్ తో కలిసి చేనులు పనులు చేస్తుండగా ఆకస్మికంగా భారీ వర్షంతో కూడిన పిడుగు పడటంతో భారీ షాక్ కు గురై కింద పడింది. వెంటనే బంధువులు శాంతిని హుటాహుటిన దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకురాగా మృతి చెందినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. మృతురాలు శాంతికి ఇద్దరు అమ్మాయిలు సబిత, రమ్య, అబ్బాయి



రోహిత్ ఉన్నారు. మొదటి కూతురు సబితా విజయవాడ శ్రీ చైతన్యాలో ఇంటర్ చదువుతోంది, రెండవ కూతురు మోడల్ స్కూల్లో 9వ తరగతి బాబు రోహిత్ అదే తండాలో 5వ తరగతి చదువుతున్నాడు. మృతురాలు శాంతి మాధరం కార్యదర్శి బానోతు నరేష్‌కు స్వయానా వదిన. తల్లి మృతదేహం వద్ద పిల్లలు రోదిస్తున్న తీరు పలువురుని కంటతడి పెట్టించింది.

# సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ రేగా

**మణుగూరు అక్టోబర్ 13 (విజయం న్యూస్):** గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పాల్వంచ మండలం గణపతి నగర్ కు చెందిన ధారావత్ నాగేష్ రూ. 23,500, నవభారత్ ఏరియాకి చెందిన వి. నవీన్ కు 51 వేల రూపాయల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ & పినపాక శాసనసభ్యులు & భద్రాద్రి కొత్తగూడెం జిల్లా BRS పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ..

నిరుపేదల ఆపద్బాంధవుడు సీఎం కేసీఆర్ అని అన్నారు, ప్రజలు సీఎం రిలీఫ్ ఫండ్ సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పేదల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు, దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు పెట్టడం జరిగిందన్నారు, ఆపదలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఆదుకునేందుకు సీఎం కేసీఆర్ మానస పుత్రిక అయినటువంటి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ తో పాటు రైతుబంధు, దళిత బంధువు అంటే అనేక సంక్షేమ పథకాలతో దేశంలోని నవ శకానికి నాంది పలికిన అపర భగీరథుడు సీఎం కేసీఆర్ అన్నారు, నిరుపేద కుటుంబాల వైద్య ఖర్చులు నిమిత్తం అప్పులు చేసి అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నగదు మంజూరు చేసి భరోసా కల్పిస్తున్నామన్నారు, ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నది అన్నారు, పినపాక నియోజకవర్గం లో వేలాదిమంది పేద మధ్యతరగతి ప్రజలకు



సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతన అందించడం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జెడ్పీటి సి పోసం నరసింహారావు. వట్టం రాంబాబు. తదితరులు పాల్గొన్నారు.



# వైరా మండలంలో సిసి రోడ్లు శిలాఫలకాల ఆవిష్కరణ

- **ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు రాములు నాయక్**
- **నారపనేనిపల్లి సర్పంచి దంపతులను సుజాత ఎంపీటీసీ వెంకటరామిరెడ్డి అభినందించిన ఎమ్మెల్యే**
- **వైరా రూరల్ ప్రాంతంలో అనేక గ్రామాల్లో విస్తృతంగా పర్యటించిన శాసనసభ్యులు రాములు నాయక్ సిసి రోడ్ల శిలాఫలకాలు - ఆవిష్కరణ**

**వైరా అక్టోబర్ 13 ( విజయం న్యూస్):** వైరా మండలంలోని గ్రామాలైన తాటిపూడి ,అష్ట గుర్తి ,గన్నవరం ,గరికపాడు నార్పనేనిపల్లి గ్రామంలో సి డి ఎఫ్ మరియు ఎస్ డి ఎఫ్ నిధుల నుంచి సిసి రోడ్లు మంజూరు చేయడం జరిగింది. ఈ యొక్క రోడ్లను ఈరోజు వైరా శాసనసభ్యులు లావుడియ రాములు నాయక్ శిలాఫలకాలు ఆవిష్కరించి ప్రారంభించడం జరిగింది.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయా గ్రామాల్లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వంలో మన రాష్ట్రం అనేక విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని రాబోయే రోజులలో ఇంకా అనేక నిధుల నుంచి మన యొక్క వైరా నియోజకవర్గాన్ని ప్రతి గ్రామాన్ని ప్రతి పట్టణాన్ని అభివృద్ధి చెందే విషయంలో నేను ముందుంటానని, ఇంకా అనేక నిధులు తీసుకొచ్చి మీ గ్రామాలకి సిసి రోడ్లు ఏమైనా అవసరతలు ఉన్న కచ్చితంగా రాబోయే రోజులలో పూర్తి చేస్తానని హామీ ఇవ్వటం జరిగింది.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించారని తెలిపారు మారుమూల గ్రామాలు కాలనీలలో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తోడ్పాటు ఇస్తున్నారని అన్నారు గ్రామాలలో పల్లె ప్రగతి కార్యక్రమంలో అభివృద్ధి చేయడం దేశంలోనే గొప్ప విషయమని అన్నారు పేదలసంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నరని తెలిపారు మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ను చూడాలని మరల నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేయాలని కోరారు ఎమ్మెల్యే అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం సందర్భంగా గ్రామాలలో ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు .ఈ యొక్క కార్యక్రమంలో వారితోపాటు రాష్ట్ర మార్క్ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ ఎంపీపీ వేల్పుల పావని, వైరా మార్కెట్ చైర్మన్ బీడీకే రత్నం, వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు,జడ్పిటిసి నంబూరి కనకదుర్గ, జడ్పీ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్ మహమ్మద్, మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు ,రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ మిట్టపల్లి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు మచ్చ బుజ్జి




, మాజీ మార్కెట్ చైర్మన్ మరియు జిల్లా నాయకులు గుమ్మా రోశయ్య, వైరా మండల యువజన విభాగ అధ్యక్షులు జివ్వాజీ నాగరాజు , తాటిపూడి సర్పంచి భద్రయ్య ,ఎంపీటీసీ కాటమరాజు, ఉపసర్పంచి సత్యానంద్ ,తాత రంగారావు, అశ్న గుర్తి సర్పంచ్ ఇటుకల మురళి, గన్నవరం సర్పంచి విజయలక్ష్మి, ఎంపీటీసీ సౌజన్య, గోవిందపురం సర్పంచి బుద్దా సురేష్, కోటిరెడ్డి, గరికపాడు సర్పంచి కోట ఏలేష ,వైరా మండల టిఆర్ఎస్ పార్టీ కోశాధికారి రత్నరాజు, సురేందర్ రెడ్డి, నారపనేనిపల్లి సర్పంచి సుజాత మరియు ఎంపీటీసీ వెంకటరామిరెడ్డి, వైరా పట్టణ నాయకులు మోటపోతుల సురేష్, ఆయా గ్రామాల వివిధ హోదాలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

### ఘనంగా ఎమ్మెల్సీ మధుసూదనాచారి

# జన్మదిన వేడుకలు

**కారేపల్లి అక్టోబర్13 (విజయం న్యూస్):** తెలంగాణ శాసనసభ మాజి తొలి స్పీకర్, ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి పుట్టినరోజు వేడుకలు మండలంలో గురువారం ఘనంగా జరిగాయి.

మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంఘం నేత తుమ్మోజు రామ్మూర్తి ఆధ్వర్యంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వేములూరి కోటాచారి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ స్పీకర్, ప్రస్తుతం ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి,మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ



జాతి అభివృద్ధి కోసం పాటుపడే నేత మధుసూదనాచారి అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ప్రత్యేక తెలంగాణ సాధన కోసం తొలిసారిగా ప్రాణత్యాగం చేసి చరిత్ర పుటల్లోకి ఎక్కిన మహానేతగా శ్రీకాంతాచారి పేరు చరిత్రలో నిలిచిం దన్నారు. శ్రీకాంత్‌చారి స్ఫూర్తి తోనే ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు సాధ్యమైం దన్నారు. సీఎం కేసీఆర్‌కు సహచ రుడిగా ఉండి రాష్ట్రంలోనే తొలి స్పీకర్‌గా ఎంపిక కాబడిన మధుసూదనాచారి ఎంతో అనుభవం గడించిన నేతగా నిలిచారన్నారు.

ఆయన అడుగుజాడలలో తెలంగాణ విశ్వబ్రాహ్మణులు నడిచి ఆయనకు మద్దతుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం నేతలు అద్దంకి వీరభద్ర చారి, పోలోజు రామాచారి, అనంతారపు వెంకటాచారి, గుండోజు కృష్ణయ్యచారి, అద్దంకి గోవర్ధనచారి,పబ్బోజు ఉపేంద్రచారి,తాటికొండ ఉపేంద్ర చారి, మోత్కూరు వెంకటేశ్వర్లు, మియాపురం నాగేశ్వరరావు,పోలోజు ఉపేంద్రచారి, మియాపురం రమేష్, దేవరకొండ రత్నాచారి,కల్లూరి నాగచారి,జగన్,గుండోజు శ్రీనివాస చారి, శ్రీరామోజు రామాచారి, సతీష్, శ్రీకాంతాచారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

**ఏన్కూరు, అక్టోబర్ 13(విజయం న్యూస్):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దండా లింగయ్య కోరారు. గురువారం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏన్కూరులో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడు భూముల సమస్యలు పరిష్కరిస్తామని, వాటికి పట్టాలు





అందజేస్తామని భ్రమల్లో పెడుతూ పోడు రైతుల్ని మోసం చేస్తున్నదని అన్నారు. రోజురోజుకి ప్రజల జీవన పరిస్థితులు దుర్భరంగా మారుతున్నాయన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు పెరగడంతో సామాన్యులు విలువల లాడిపోతున్నారని అన్నారు. ఈ సమావేశంలో బాణాల లక్ష్మణ చారి, జక్కం శ్రీను, వీరయ్య, తాటి వెంకటేశ్వర్లు, రామచందర్, కోటేశ్వరరావు, వెంకన్న, నరసింహారావు, రాములు, రామారావు, రుక్మిణి, లలిత, తదితరులు పాల్గొన్నారు.

# టైర్ ఇన్ ఫ్లేషన్ సేఫ్టీ కేజ్ పరికరం తయారీ..

- **పీకే ఓసి బేస్ వర్క్ షాప్ కార్మికుల వృత్తి నైపుణ్యత టైర్ ఇన్ ఫ్లేషన్ సేఫ్టీ కేజ్ పరికరం తయారీ.**
- **అందుబాటులో ఉన్న పరికరాలతో పది లక్షల రూపాయలు విలువైన పరికరం తయారీ .**
- **తయారీ బృందానికి పీకే ఓసి అధికారుల ప్రశంసలు.**



**మణుగూరు అక్టోబర్ 13(విజయం న్యూస్):** భారీ యంత్రాల టైర్లు గాలి నింపాలన మరమ్మతులకై టైరు డిస్కు విడ దీయలన్నా సాహసంతో కూడుకున్న ప్రక్రియ ఏ చిన్న పొరపాటు జరిగినా ప్రమాదంతో కూడుకున్న పని కూడా గత పాతికేళ్ల క్రితం అలాంటి అనుభవం ఎదురైంది కూడా ఈ నేపథ్యంలో తమ వద్ద అందుబాటులో ఉన్న పాత యంత్రాల విడి భాగాలతో ఒకవైపు తమ విధులు నిర్వహిస్తూనే ఖాళీ సమయాల్లో సుమారు నాలుగు నెలల కాలంలో అధికారుల సహకారంతో బేస్ వర్క్ షాప్ కార్మికులు ఒక వినూత్న ప్రయోగం చేసి విజయం సాధించారు. వివరాల్లోకి వెళితే పీకే ఓసి లో మట్టి ,బొగ్గు ఉత్పత్తి వెలికితీత ప్రక్రియలలో ప్రముఖ పాత్ర వహించేవి భారీ యంత్రాలు. ఈ భారీ యంత్రాలైన 100 టన్నుల కొమాట్స్ డంపర్ లకు 60 టన్నుల డంపర్ లకు మోటార్ గ్రేడర్ లకు వాటర్ స్ప్రింక్లర్ లకు ఉండే టైర్లు కూడా అంతే భారీ సైజులో ఉంటాయి. వీటిలో గాలి నింపాలన ఇతరత్రా మరమ్మతుల కై డిస్క్ నుండి టైర్ వేరు చేయాలన్న ప్రమాదం తో కూడుకున్న వ్యవహారం మానవ వనరులు కూడా ఎక్కువ వినియోగించాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని డీజీఎంఎస్ నిబంధనలు కోల్ మైన్స్ రెగ్యులేషన్స్ ( సి ఎం.ఆర్ 2017) నియమాల వెలుగులో పీకే ఓసి టైర్ సెక్షన్ ఉద్యోగులు విద్యుత్ సహాయంతో పనిచేసే టైర్ ఇన్ ఫ్లేషన్ సేఫ్టీ కేజ్ తయారు చేశారు. ఈ సందర్భంగా పీకే ఓసి ప్రాజెక్ట్ అధికారి తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్, ప్రాజెక్ట్ మేనేజర్ మాలోత్ రాముడు ప్రాజెక్ట్ ఇంజనీర్ జె వీరభద్రుడు సందర్శించారు. పరికరం పనిచేసే విధానాన్ని కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణిలో వృత్తి నైపుణ్యతకు కొదవలేదని వారి నైపుణ్యతను గుర్తించి ప్రోత్సహిస్తే అద్భుతాలు కూడా సృష్టిస్తారని బేస్ వర్క్ షాప్ ఉద్యోగులు నిరూపించారని పైసా ఖర్చు లేకుండా స్క్రాప్ మరియు సర్వే ఆఫ్ యంత్రాల విడిభాగాలను సేకరించి సొంత మేధస్సుతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడుకున్న టైర్ ఇన్ ఫ్లేషన్ సేఫ్టీ కేజ్ పరికరం తయారు చేయటం అభినందనీయమని. ఈ సందర్భంగా వారి వృత్తి నైపుణ్యతను కొనియాడారు .ఇదే యంత్ర పరికరం కొనుగోలు చేయాలంటే 10 లక్షలకు భయపడే విలువ ఉంటుందని అలా సంస్థకు 10 లక్షల రూపాయలు మిగిల్చినందుకు ఇతరులకు స్ఫూర్తిగా నిలిచినందుకు పరికరం తయారీ బృందం అభినందనీయులని బేస్ వర్క్ షాప్ ఇన్చార్జ్ దాసరి రాజశేఖర్ ని, టైర్ సెక్షన్ ఇంచార్జ్ అధికారి ఈ సతీష్ ని సెక్షన్ కార్మికులు ఫిట్టర్ టి మదనయ్యను హెల్పర్ ఎస్ నాగేశ్వరరావు, సహకరించిన వారిని అభినందించారు. రేపటినుండి పీకే ఓసి లో ప్రారంభమయ్యే సింగరేణి 53వ రక్షణ పక్షోత్సవాల సందర్భంగా తుమ్మల పల్లి శ్రీనివాసరావు కన్వీనర్‌గా రక్షణ తనిఖీ బృందం పీకే ఓసి ని శుక్రవారం నాడు సందర్శించనున్న నేపథ్యంలో ఈ పరికరాన్ని సందర్శనకు పెట్టనున్నారు. తనిఖీ బృందం అధికారుల ప్రశంసలు కూడా అందుకోవాలని పీకేఓసి ఉద్యోగులు ఇతరులకు కూడా స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆశిద్దాం...

# అవగాహనతోనే టీబీ అంతం

- **జిల్లా క్షయ నివారణాధికారి డాక్టర్ వి.సుబ్బారావు**



**కారేపల్లి అక్టోబర్13 (విజయం న్యూస్):** ప్రధానమంత్రి టిబి ముక్తి భారత్ యోజన కార్యక్రమంలో భాగంగా 2025 కల్లా మన దేశం నుండి టీబిని అంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా క్షయ నివారణ అధికారి డా. వరుకూటి సుబ్బారావు అన్నారు. బుధవారం సింగరేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆషాడే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ హనుమంతరావు తో కలిసి ఆరోగ్య కార్యకర్తలకు, వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామాల్లో ఆశా కార్యకర్తలు దగ్గుతో బాధపడుతున్న ప్రజల నుండి తెమడ సేకరించి దగ్గరనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పరీక్ష నిమిత్తం పంపాలన్నారు. టీబీ వ్యాధిగ్రస్తులకు ఉచిత మందులతో పాటు, బలమైన పౌష్టికాహారం కోసం నెలకు రూ 500 వారి బ్యాంకు ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. టీబీ వ్యాధిగ్రస్తులకు పోష్టికాహారం అందించేందుకు దాతలు ముందుకు రావాలని వారిని నిక్షయ మితగా పేర్కొంటూ ప్రభుత్వ క్షయ వెబ్సైట్లో వారి వివరాలు పొందుపరచడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పల్లె దవఖాన వైద్యులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించి టీబీ మందులు వ్యాధిగ్రస్తులకు అందేలా పల్లె దావకానాలు కృషి చేయాలని వైద్యులకు సూచించారు. 2025 కల్లా టీబి ముక్త్ భారత్ సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పల్లె దావఖాన వైద్యులు డా. సురేష్, డా.రేవంత్, డా. హిమ బిందు, డా. రంజిత్, డా. తేజస్వి, డా. ప్రబందన, సిహెచ్‌ఓ భద్రయ్య, పిహెచ్ఎన్ సుధారాణి, సూపర్వైజర్లు సూర్యం, విజయ కుమారి, పద్మ, జ్యోతి ఏఎన్ఎంలు పాల్గొన్నారు.


విలేకర్లు కావలెను

www.epaper.vijayamdaily.com

విజయం

అక్షర సమరానికి నాంది

సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు, నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.

ఖాళీల వివరాలు

కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం రూరల్, లక్ష్మీదేవిపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, పాల్వంచ టౌన్, పాల్వంచ రూరల్, దమ్మపేట, భద్రాచలం టౌన్, భద్రాచలం రూరల్, దుమ్ముగూడెం, చర్ల, పినపాక, కరకగూడెం, ఆళ్లపల్లి, గుండాల, ఇల్లందు టౌన్, ఇల్లందు రూరల్,

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు:

కొత్తగూడెం,భద్రాచలం, ఇల్లందు

సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565, 9010423030.